# స్నేహం--జీవితాన్ని సార్థకం చేసే శాశ్వత బంధం

## (ప్రపంచ స్నేహితుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం)

మనిషి జీవితంలో ఎన్నో బంధాలు ఉంటాయి. కొన్ని పుట్టుకతో వస్తే, మరికొన్ని జీవిత ప్రయాణంలో ఏర్పడతాయి. అలాంటి బంధాల్లో స్వార్థం లేకుండా, హృదయాలను కలిపే అత్యంత విలువైన అనుబంధం స్నేహం. సంతోషంలో చిరునవ్వును పంచుకోవడమే కాదు, కష్టకాలంలో భుజం తట్టి ధైర్యం చెప్పే వ్యక్తే నిజమైన స్నేహితుడు. సంపద, హోదా, కులం, మతం, ప్రాంతం అనే భేదాలకు అతీతంగా మనిషిని మనిషితో కలిపే మహోన్నత బంధం స్నేహం.అయితే నేటి ఆధునిక కాలంలో స్నేహం నిర్వచనం మారిపోతున్నట్లు కనిపిస్తోంది. సోషల్ మీడియా వేదికల్లో వేలాది మంది "ఫ్రెండ్స్" ఉన్నా, అవసర సమయంలో పలకరించే ఆత్మీయులు మాత్రం అరుదుగా కనిపిస్తున్నారు. ప్రయోజనాల కోసం ఏర్పడే పరిచయాలు పెరుగుతుండగా, నమ్మకం, ఆప్యాయత, త్యాగం, ఆత్మీయతతో కూడిన నిజమైన స్నేహాలు తగ్గుతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. స్నేహితుల సంఖ్య గొప్పది కాదు... స్నేహం నాణ్యతే గొప్పది. కాలం, దూరం, పరిస్థితులు మారినా నిలిచి ఉండే బంధమే నిజమైన స్నేహానికి అసలైన నిర్వచనం.ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి ఆదివారం ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకుంటాం. ఇది కేవలం శుభాకాంక్షలు చెప్పుకునే రోజు మాత్రమే కాదు; మనతో కలిసి నవ్విన వారిని, కన్నీటి సమయంలో అండగా నిలిచిన వారిని, కాలగర్భంలో దూరమైన స్నేహితులను మరోసారి గుర్తు చేసుకునే సందర్భం. ఈ స్నేహితుల దినోత్సవం ప్రతి ఒక్కరిలో మానవీయ విలువలను పెంపొందిస్తూ, బంధాలను మరింత బలోపేతం చేయాలని, స్వార్థం లేని స్నేహమే జీవితంలో అత్యంత గొప్ప సంపద అనే భావన ప్రతి హృదయంలో చిరస్థాయిగా నిలవాలని ఆకాంక్షిద్దాం.



# సింగరేణి కార్మికుడి కుమార్తె ఐఏఎస్..

**సంకల్పం ఉంటే సాధ్యమేనని నిరూపించిన గుడెల్లి సృజన**
**అఖిల భారత స్థాయిలో 55వ ర్యాంకుతో ప్రతిభ చాటిన యువతి..**
**రామగుండం ప్రాంతానికి గర్వకారణం**
**డీఎస్పీ శిక్షణలో ఉండగానే సివిల్స్‌లో విజయం..**
**సింగరేణి కార్మిక కుటుంబాల పిల్లలకు స్ఫూర్తిగా నిలిచిన సృజన**

**అగ్నిధార న్యూస్,(రామగుండం):**

సింగరేణి అంటే కేవలం బొగ్గు ఉత్పత్తికి మాత్రమే పరిమితమైన సంస్థ కాదని, వేలాది కార్మిక కుటుంబాల కలలకు బలమైన పునాది వేసే జీవనాధారమని మరోసారి రుజువైంది. సాధారణ కార్మిక కుటుంబంలో జన్మించిన ఓ యువతి కఠోర శ్రమ, పట్టుదల, లక్ష్యసాధనతో దేశంలోనే అత్యున్నత సివిల్ సర్వీసుల్లో ఒకటైన భారత పరిపాలనా సేవ (ఐఏఎస్)కు ఎంపిక కావడం రామగుండం ప్రాంతానికే కాకుండా యావత్ సింగరేణి కార్మిక లోకానికి గర్వకారణంగా నిలిచింది. రామగుండం రీజియన్‌లోని సింగరేణి ప్రభావిత ప్రాంతమైన పన్నూరు గ్రామానికి చెందిన గుడెల్లి సృజన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నిర్వహించిన సివిల్స్ పరీక్షల్లో అఖిల భారత స్థాయిలో 55వ ర్యాంకు సాధించి భారత పరిపాలనా సేవ (ఐఏఎస్)కు ఎంపికయ్యారు. ఈ అరుదైన విజయంతో ఆమె పేరు రాష్ట్రవ్యాప్తంగా మారుమోగుతోంది.

**కార్మిక కుటుంబం నుంచి దేశ అత్యున్నత సేవలోకి...**

సృజన తల్లి రాజేశ్వరి రామగుండం ఏరియాలోని ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు-1లో జనరల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సాధారణ కుటుంబ వాతావరణంలో పెరిగిన సృజన చిన్నప్పటి నుంచే చదువులో ప్రతిభ కనబరిచారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, స్వీయ కృషి, క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాన్ని చేరుకునేందుకు నిరంతరం శ్రమించారు.సృజన కుటుంబంలో విద్యకు ఎప్పుడూ ప్రాధాన్యత ఉంది. అన్న రవితేజ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలి సినీ రంగంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా కొనసాగుతుండగా, తమ్ముడు విష్ణుతేజ ఒడిశాలోని జాతీయ సాంకేతిక విద్యాసంస్థ (ఎన్ఐటీ)లో ఇంజినీరింగ్ పూర్తి చేసి ఉద్యోగం చేస్తున్నారు.

**సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలి సివిల్స్‌పై గురి**

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్‌టీయూ)లో బీటెక్ పూర్తి చేసిన సృజన, కార్పొరేట్ ఉద్యోగాన్ని ఎంచుకోకుండా ప్రజాసేవే లక్ష్యంగా సివిల్స్‌కు సిద్ధమయ్యారు. తొలి నుంచే లక్ష్యంపై దృష్టి పెట్టి నిరంతర సాధనతో ముందుకు సాగారు.తెలంగాణ గ్రూప్-1 పరీక్షల్లో 35వ ర్యాంకు సాధించి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)గా ఎంపికయ్యారు. ప్రస్తుతం హైదరాబాద్ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న సమయంలోనే యూపీఎస్సీ సివిల్స్ ఫలితాలు వెలువడగా, అఖిల భారత స్థాయిలో 55వ ర్యాంకు సాధించి ఐఏఎస్‌కు ఎంపిక కావడం విశేషం.

**సింగరేణి కార్మిక కుటుంబాలకు స్ఫూర్తి**

గుడెల్లి సృజన విజయం సింగరేణి కార్మిక కుటుంబాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఆర్థిక పరిస్థితులు, గ్రామీణ నేపథ్యం ఉన్నా లక్ష్యంపై అచంచల విశ్వాసం, నిరంతర కృషి ఉంటే దేశంలోనే అత్యున్నత స్థాయికి చేరుకోవచ్చని ఆమె నిరూపించారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

సింగరేణి సంస్థ అందిస్తున్న విద్యా అవకాశాలు, ఉద్యోగుల కుటుంబాలకు లభిస్తున్న ప్రోత్సాహం కూడా ఇలాంటి విజయాలకు దోహదపడుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.



**అభినందనల వెల్లువ**

సృజన సాధించిన ఘన విజయంపై సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేసి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆమెకు అభినందనలు తెలియజేస్తున్నారు.

సింగరేణి కార్మిక కుటుంబం నుంచి ఐఏఎస్‌గా ఎదిగిన గుడెల్లి సృజన విజయం.. కష్టపడితే అసాధ్యం ఏదీ లేదనే సందేశాన్ని మరోసారి సమాజానికి చాటిచెప్పింది.

## శ్రీ వాసవ్య విద్యాలయంలో భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలు

**అమ్మవారికి బోనం సమర్పించిన బీజేపీ రామగుండం ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి**

**అగ్నిధార న్యూస్,( రామగుండం)**

గోదావరిఖని రమేష్‌నగర్‌లోని శ్రీ వాసవ్య విద్యాలయంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రామగుండం ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో బోనాల శోభాయాత్ర నిర్వహించగా, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అమ్మవారి జయజయధ్వానాలతో విద్యాలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, బోనాలు తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే మహత్తర పండుగ అని పేర్కొన్నారు. ఆషాఢ మాసంలో అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించడం పూర్వీకుల నుంచి వస్తున్న గొప్ప సంప్రదాయమని అన్నారు. బోనాల పండుగ హైదరాబాద్‌కే పరిమితం కాకుండా తెలంగాణ అంతటా భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతోందని తెలిపారు.పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను చిన్ననాటి నుంచే పరిచయం చేయడం అవసరమని పేర్కొన్నారు. పాఠశాలల్లో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సంస్కృతి పట్ల గౌరవం, భక్తి భావం, సామాజిక బాధ్యత పెంపొందుతాయని అన్నారు.విద్యాలయ యాజమాన్యం బోనాల పండుగ విశిష్టతను వివరించి, ముఖ్య అతిథిగా విచ్చేసిన కందుల సంధ్యారాణికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## సాయి సేవా సమితికి 50 కుర్చీలు విరాళంగా అందజేత

**సేవా కార్యక్రమాలను అభినందించిన జిల్లా గవర్నర్ మోర భద్రేశం**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):**

ఎన్‌టీపీసీలోని సాయి సేవా సమితికి లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో 50 కుర్చీలను విరాళంగా అందజేశారు. జోన్ చైర్మన్ కొమురవెల్లి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో జిల్లా గవర్నర్ లయన్ మోర భద్రేశం ముఖ్య అతిథిగా పాల్గొని కుర్చీలను సమితికి అందజేశారు.

ఈ కార్యక్రమానికి జిల్లా క్యాబినెట్ కార్యదర్శి లయన్ వల్లాల కృష్ణహరి, లియో టు లయన్ జిల్లా సమన్వయకర్త లయన్ నార్ల ప్రసాద్, సూక్ష్మ క్యాబినెట్ సభ్యుడు లక్ష్మయ్య గౌరవ అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, సాయి సేవా సమితి సమాజ సేవలో విశిష్ట సేవలు అందిస్తోందని కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమానికి సహకరించిన లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి, లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని, లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని వాసవి, లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని లక్ష్మీనగర్, లయన్స్ క్లబ్ ఆఫ్ జ్యోతినగర్ ప్రగతి క్లబ్‌లను ప్రత్యేకంగా అభినందించారు. సమాజ సేవలో లయన్స్ క్లబ్‌లు ఎల్లప్పుడూ ముందుంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కంటి పరీక్షల శిబిరాల నిర్వాహకుడు మామిడిపల్లి శ్రీధర్, క్లబ్ మాజీ అధ్యక్షులు, మాజీ కార్యదర్శులు, మాజీ కోశాధికారులు కోదాటి ప్రవీణ్, అనుగం కృష్ణమూర్తి, దొండపాటి మహేందర్ రెడ్డి, కొమురవెల్లి రాహుల్, చిట్టిమల్ల కిషోర్, ప్రస్తుత కార్యదర్శులు ఎతిరాజ్ సురేష్, ఇల్లెందుల శ్రీనివాస్, కోశాధికారులు రెడ్డి రవీందర్ రెడ్డి, చింతకింది కృష్ణ, ధరణి పోశం, దొంతుల గంగాధర్, కొమురవెల్లి రోహిత్, బుర్ర దేవేందర్ గౌడ్, కొమురవెల్లి రవితేజ, సాయి సేవా సమితి ప్రధాన కార్యదర్శి బయ్యపు అశోక్ రెడ్డి, వేణు, బుర్ర నర్సయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## ర్యాగింగ్ పాల్పడితే చట్ట పరమైన చర్యలు తప్పవు




**- మంథని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మల్లాది అపర్ణ**

**అగ్నిధార న్యూస్ మంథని :**

ర్యాగింగ్ కు పాల్పడిన వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన శిక్షలు అమలులో వున్నాయని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాది తెలిపారు. శనివారం మండల న్యాయ సేవ సమితి ఆధ్వర్యాన జేఎన్టీయు మంథని ఇంజనీరింగ్ కళాశాల లో ర్యాగింగ్ పై న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... యుజిసి మార్గదర్శక ప్రకారం విద్య సంస్థలలో ర్యాగింగ్ వ్యతిరేక చట్టాలతో పాటు,అనేక మార్గదర్శకాలు అమలులో ఉన్నాయని,ఎవరైన వ్యక్తులు తోటి విద్యార్థుల పై కళాశాల ప్రాంగణంలో,బయట ర్యాగింగ్ కు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన శిక్ష లు పడతాయని,ర్యాగింగ్ అనైతిక చర్య,అమానవీయం అని పేర్కొన్నారు. భారతీయ సంసృతి లో ఇలాంటి చర్య లకు అవకాశం లేదని సత్ప్రవర్తన తో చట్ట బద్ధంగా మెసులుకోవాలని కోరారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.రఘోతం రెడ్డి మాట్లాడుతూ ర్యాగింగ్ పాశ్చాత్య సంసృతని,మనం చట్ట బద్ధమైన పౌరులుగా ఇతరుల హక్కులకు బంగం వాటిల్లకుండా జాగ్రత్త గా ఉండాలని,మాదక ద్రవ్యాలకు దూరంగా వుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర సుధారాణి,ద్వితీయ శ్రేణి న్యాయ మూర్తి అనురాధ, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ కటకం శ్రీనివాస్, న్యాయ వాదులు శశిభూషణ్ కాచె,నూనేటి ఆంజనేయులు,సి.ఐ.బుద్దే స్వామి, ఎస్.ఐ.టి.శ్రీనివాస్, హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సువర్ణ ప్రనీత్,జె.ఎన్టీ ఫిజికల్ డైరెక్టర్ పింగిలి కృష్ణ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు సంకష్టహర చతుర్థి

**అగ్నిధార న్యూస్ మంథని :**



శ్రీ విఘ్నేశ్వరుని సంపూర్ణ అనుగ్రహం పొందాలని భక్తులు సంకష్టహర చతుర్థి దీక్ష చేపడతారు. ఆషాడ మాసం ఆదివారం రోజున వచ్చే సంకష్టర చతుర్థి ఎంతో ప్రాధాన్యత కలిగినది. రాత్రి 9.55 నిమిషములకు చంద్రోదయం అనంతరం భక్తులు ఉపవాస దీక్ష అనంతరం భోజనం చేయడం సంప్రదాయం.

## ప్రోత్సహిస్తే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆణిముత్యాలవుతారు



**మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించిన కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సంయుక్త కార్యదర్శి పరికిపండ్ల నరహరి**


**అగ్ని ధార న్యూస్,( రామగుండం):**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తగిన ప్రోత్సాహం, అవకాశాలు కల్పిస్తే వారు భవిష్యత్తులో ఆణిముత్యాలుగా ఎదిగి దేశానికి సేవలందిస్తారని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ (రూరల్ డెవలప్‌మెంట్), భూ వనరుల విభాగం సంయుక్త కార్యదర్శి, ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి అన్నారు.శనివారం పెద్దపల్లి జిల్లా పర్యటనలో భాగంగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన, అక్కడ అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారి అభిప్రాయాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడం వల్ల విద్యార్థుల చేరిక పెరగడంతో పాటు పాఠశాలలపై తల్లిదండ్రుల్లో విశ్వాసం పెరుగుతోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతో ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నారని, వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని పేర్కొన్నారు.పెద్దపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణ సంతృప్తికరంగా ఉందని తెలిపారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సందర్భంగా పాఠశాలలో ఉన్న సౌకర్యాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీసినట్లు చెప్పారు. మధ్యాహ్న భోజన పథకం అమలులో ఎదురవుతున్న కొన్ని సమస్యలను ఉపాధ్యాయులు, నిర్వాహకులు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు.ఆ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వంతో పాటు అవసరమైతే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానం చైర్మన్ చీకట్ల ముండయ్య, దేవస్థానం డైరెక్టర్లు, కూనారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ భావన, మంగపేట సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, ఉపసర్పంచ్ గోపాల్, వార్డు సభ్యులు దాముక అచ్యుతు, గుర్రం శ్రీను, మంద రాజేందర్, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్, ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.

## నూతన పర్సనల్ ఆఫీసర్ తిరుపతికి ఘన సన్మానం

**కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఏఐటీయూసీ విజ్ఞప్తి**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):**



సింగరేణి ఆర్జీ-1 ఏరియాకు నూతనంగా పర్సనల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన రెడ్డిమల్ల తిరుపతికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆర్జీ-1 బ్రాంచి ఆధ్వర్యంలో శనివారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్జీ-1 జనరల్ మేనేజర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పూల బొకే అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను మాట్లాడుతూ, ఆర్జీ-1 ఏరియాలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని నూతన పర్సనల్ ఆఫీసర్‌ను కోరారు. కార్మికులకు అందుబాటులో ఉంటూ వారి విశ్వాసాన్ని, మన్ననలను పొందే విధంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆర్జీ-1 బ్రాంచి ఆఫీస్ బేరర్లు మాదన మహేష్, సంకె అశోక్, బోగ సతీష్ బాబు, దొంత సాయన్న, గండి ప్రసాద్, చెప్యాల భాస్కర్, సయ్యద్ సోహెల్, సిర్ర మల్లికార్జున్, పి. విజయలక్ష్మి, నాయకులు పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, బలుసు రవి, బండి మల్లేష్, ఇజ్జగిరి రాజు, గొడిశల నరేశ్, ఉప్పులేటి తిరుపతి, బి. సమ్మయ్య, బండారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు పీకే-2 డీప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి

**జెన్‌కోను వేలంపాటలో పాల్గొనకుండా అడ్డుకోవాలి**
**సింగరేణి మనుగడ, కార్మికుల ఉపాధి పరిరక్షణే ప్రభుత్వ బాధ్యత : ఏఐటీయూసీ**

అగ్నిధార న్యూస్,(రామగుండం):

మణుగూరు పీకే--2 డీప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను నేరుగా సింగరేణి సంస్థకే కేటాయించాలని, జెన్‌కోను వేలంపాట ప్రక్రియలో పాల్గొనకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ--గుర్తింపు సంఘం) అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖ సింగరేణి కార్మికుల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. మణుగూరు పీకే--2 డీప్ సైడ్ బ్లాక్ సింగరేణి భవిష్యత్తుకు అత్యంత కీలకమైన బొగ్గు నిల్వల




ప్రాంతమని, వేలాది మంది కార్మికుల ఉపాధి, సంస్థ ఉత్పత్తి, తెలంగాణ ఆర్థిక ప్రయోజనాలు ఈ బ్లాక్‌పైనే ఆధారపడి ఉన్నాయని తెలిపారు. ఈ బ్లాక్‌ను సింగరేణికి కాకుండా ఇతర సంస్థలకు కేటాయించే ప్రయత్నాలు తెలంగాణ ప్రజల ప్రయోజనాలకు, కార్మికుల సంక్షేమానికి విరుద్ధమని విమర్శించారు. జెన్‌కో పేరుతో వేలంపాటలో ప్రవేశపెట్టి చివరకు ప్రైవేట్ కంపెనీలకు అవకాశాలు కల్పించే కుట్రలను ఏఐటీయూసీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని హెచ్చరించారు. సింగరేణికి తగిన బొగ్గు నిల్వలు అందుబాటులో లేకుంటే భవిష్యత్తులో ఉత్పత్తి తగ్గిపోవడంతో పాటు వేలాది మంది కార్మికుల ఉపాధి ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణిని బలోపేతం చేస్తామని ప్రభుత్వం ప్రకటిస్తూనే కీలక బొగ్గు బ్లాక్‌ల విషయంలో అనిశ్చితి సృష్టించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. కూనంనేని సాంబశివరావు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన అంశాలను అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి, పీకే--2 డీప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించేలా వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థను బలహీనపరిచే ఎలాంటి చర్యలనైనా ఏఐటీయూసీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, అవసరమైతే కార్మికులతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. "సేవ్ సింగరేణి -- సేవ్ మణుగూరు" నినాదంతో కార్మికుల హక్కులు, సింగరేణి భవిష్యత్తు పరిరక్షణ కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కే. వెంకటేష్, ఎస్. నర్సింగ్‌రావు, కే. బీరయ్య, ఎ. ప్రభాకర్, ఎం. రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## పొలంలో విద్యుత్ వైర్ తొక్కడంతో రైతు మృతి

అగ్నిధార న్యూస్ గండీడ్:

గండీడ్ మండలంలో పొలంలో పడి ఉన్న విద్యుత్ వైర్‌ను ప్రమాదవశాత్తు తుక్కడంతో ఓ వ్యక్తి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందిన ఘటన జిన్నారం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. జిన్నారం గ్రామానికి చెందిన కావలి పెంటయ్య శుక్రవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో తన పొలానికి వెళ్లాడు. ఈ క్రమంలో పొలంలో పడి ఉన్న విద్యుత్ వైర్‌ను ప్రమాదవశాత్తు తొక్కడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య కావలి వెంకటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నంచర్ల ఎస్‌బీఐ నూతన మేనేజర్‌కు ఘన సన్మానం



అగ్నిదార న్యూస్ మహమ్మదాబాద్:

మండలంలోని నంచర్ల గ్రామ ఎస్‌బీఐ శాఖకు నూతన మేనేజర్‌గా సురేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు బ్యాంకు శాఖకు వెళ్లి నూతన మేనేజర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన మేనేజర్ సురేష్ మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువయ్యేలా పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో జె. తిరుమల్‌రెడ్డి, బి. రాజు, భాస్కర్‌రెడ్డి, డి. వెంకటేష్, జి. లక్ష్మీకాంత్‌రెడ్డి, బి. కిష్టయ్య, బ్యాంకు క్యాషియర్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలోని ప్రతి ఒక్కరూ దైవ చింతనతో మెలగాలి

**స్వామి వారి అనుగ్రహం తో ప్రజలు పాడి పంటలతో చల్లగా ఉండాలి**
**ఎంపీ మల్లురవి, నిర్వాహకులు జూలూరి రమేష్ బాబు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

సమాజంలోని ప్రతి ఒక్కరూ దైవచింతన భక్తి మార్గంలో నడిస్తే మనసుకు ప్రశాంతత దైవ అనుగ్రహం లభిస్తాయని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లు రవి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న 91వ విశ్వశాంతి మహా యాగం కార్యక్రమంలో ఆయన శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాగశాల ప్రదక్షణ చేశారు. అనంతరం స్వామీజీ ఆశీస్సులు తీసుకొని భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రపంచంలోని మానవులందరూ సుఖ సంతోషాలతో జీవించడంతోపాటు అన్నదాతలు బాగా పంటలు పండించేందుకు వర్షం కురియాలనే లక్ష్యంతో సమాజం బాగుండాలనే తపనతో నిర్వహిస్తున్న యాగం ఎంతో గొప్పది అని చెప్పారు. దైవం కరుణిస్తే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. విశ్వంలోని సమస్త ప్రజల కర్మలను రోగాలను మానసిక దౌర్భాల్యాన్ని తొలగించి పాడి పంటలు సమృద్ధిగా రండి అందరూ అభివృద్ధి చెంది సుఖసంతోషాలతో జీవించాలని ఎంపీ మల్లురవి ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ శ్రీకృష్ణ కాలచక్రం, విష్ణు పంచాయతనం ఆయుత చండీ, అతిరుద్ర హోమాలు యాగాలు వివిధ కళ్యాణాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం ఎంతో సంతృప్తి ఇస్తుందన్నారు. అందరి బాబు కోసం శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాగం ఫలితం ఇవ్వాలని అమరవాది లక్ష్మీనారాయణ అన్నారు. వేకువ జామున ప్రత్యేక పూజలు నవగ్రహ, నక్షత్ర, సరస్వతి పూజలు జపాలు పారాయణ హోమాలు శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహ విశేష హోమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని హోమం ఆచరించారు. సాయంత్రం శ్రీ సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవో పేతంగ ఘనంగా నిర్వహించారు. వేద పండితులు పటిస్తున్న వేద ఘోష కల్వకుర్తి ప్రాంతంలో భక్తి భావాన్ని పెంచుతుంది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనందకుమార్ ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర నాయకులు జూలూరి రమేష్ బాబు, డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, కాయతి విజయ్ కుమార్ రెడ్డి, పుస్తకాల రాహుల్, ఆర్యవైశ్య మహాసభ నాయకులు ఇరుకుల రామకృష్ణ, గణేష్,చింతల రవి, చంద్రకుమార్, హకీం రాజేష్, శ్రీరాములు, మాచిపెద్ది శివకుమార్, కొందూరు గోవర్ధన్, కల్వ మనోహర్, యాగ నిర్వాహకులు బీచని బాలకృష్ణ, జూలూరు ప్రకాష్, పోలా సురేందర్, అప్పాయిపల్లి శ్రీనివాస్, గుబ్బ వెంకటేష్, మురళి, శ్రీధర్, కొండూరు కృష్ణయ్య, గోవిందు కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.



## జగదేవపూర్ లో వైభవంగా శ్రీ వాసవి మాత శాకాంబరి ఉత్సవాలు




అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

గజ్వేల్ జగదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత శాకంబరి ఉత్సవాలు శనివారం రెండవ రోజు ఉదయం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. వివిధ రకాల ఆకుకూరలతో శోభాయమానంగా అమ్మవారిని అలంకరించారు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం నాయకుకులు మాట్లాడుతూ లోక కళ్యాణార్థం మరియు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులు ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని శాకాంబరి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని శాకాంబరి ఉత్సవాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి అమ్మవారి అనుగ్రహం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య యూనిట్లకు బహిరంగ వేలం

**ఆగస్టు 20న వేలం నిర్వహణ**

తహశీల్దార్ నిర్మల జగదేవపూర్ మండలంలోని ఇంటిగ్రేటెడ్ మండల ఆఫీస్ కాంప్లెక్స్ ప్రాంగణంలో ఉన్న వాణిజ్య యూనిట్లను నెలవారీ అద్దె ప్రాతిపదికన బహిరంగ వేలం ద్వారా కేటాయించనున్నట్లు మండల తహసీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించనున్న ఈ బహిరంగ వేలంలో ఒక క్యాంటీన్, రెండు పెద్ద షట్టర్ యూనిట్లు, ఒక చిన్న షట్టర్ అద్దెకు ఇవ్వనున్నట్లు తహసీల్దార్ నిర్మల వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాంటీన్ 8 వేల రూపాయలు, పెద్దషట్టర్ ఒక్కో యూనిట్‌కు ఐదు వేల రూపాయలు , చిన్న షట్టర్ మూడు వేల రూపాయలు నిర్ణయించారు. ఈ యూనిట్లను అద్దెకు పొందదలచిన వ్యక్తులు, వ్యాపార సంస్థలు, ఇతర ఆసక్తి గల వారు ఆగస్టు 3 నుంచి ఆగస్టు 17 వరకు పనిదినాల్లో జగదేవ్‌పూర్ తహసీల్దార్ కార్యాలయంలో వ్రాతపూర్వకంగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. గడువు అనంతరం అందిన దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించబడవని తెలిపారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం ఆగస్టు 20న తహసీల్దార్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడుతుందని తెలిపారు. కనిష్ట నిర్ణయ ధర కంటే అత్యధిక అద్దె మొత్తాన్ని కోట్ చేసిన బిడ్డర్‌కు సంబంధిత యూనిట్‌ను కేటాయిస్తారు. వేలంలో విజేతగా నిలిచిన బిడ్డర్ ఆగస్టు 30లోపు నిర్ణయించిన బిడ్డింగ్ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. నిర్ణీత గడువులోపు మొత్తం చెల్లించని పక్షంలో కేటాయింపు స్వయంచాలకంగా రద్దు చేయబడుతుందని, తదుపరి అత్యధిక బిడ్ చేసిన వ్యక్తికి అవకాశం కల్పించబడుతుందని లేదా సంబంధిత ప్రభుత్వ నిబంధనల మేరకు తదుపరి చర్యలు తీసుకోబడతాయని తహసీల్దార్ నిర్మల తెలిపారు




## నంచర్లలో ఏఐ ల్యాబ్ ప్రారంభం

అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలని మండల విద్యాధికారి రాజు నాయక్ సూచించారు. మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయినులతో మాట్లాడి విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా సమష్టిగా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. వర్షాకాలం నేపథ్యంలో పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. అనంతరం ముందలితాండ, నంచర్ల ప్రాథమిక పాఠశాలలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. నంచర్ల పాఠశాలలో కంప్యూటర్ ఆధారిత ఏఐ--ఏఎక్స్ఎల్ ల్యాబ్ను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సురేందర్ రెడ్డి ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,ఎస్. గాయత్రి దేవి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కే.ఎం. నారాయణ, సిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుకా దేవి, సెక్రెటరీ శ్యామ్, గ్రామ ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## భారీ వర్షాల బాధితులకు ఉచిత ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలి

**ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు రూ.50 వేల తక్షణ సాయం అందించాలి**
**పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం చెల్లించాలి**
**ఏఐటీయూసీ రామగుండం నగర సమితి డిమాండ్**

అగ్ని ధార న్యూస్ ,(రామగుండం):




రామగుండం నియోజకవర్గంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఇళ్లు, గోడలు కూలి నిరాశ్రయులైన పేద కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఏఐటీయూసీ (రూ౫ఖజ) రామగుండం నగర సమితి అధ్యక్షుడు అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. భారీ వర్షాల వల్ల నివాసాలు కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు ఉచితంగా 'ఇందిరమ్మ ఇళ్లు' మంజూరు చేసి యుద్ధప్రాతిపదికన నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఇళ్లు కోల్పోయి రోడ్డున పడిన ప్రతి కుటుంబానికి తక్షణ ఉపశమనంగా రూ.50 వేల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. వర్షాల కారణంగా నిరాశ్రయులైన కుటుంబాలకు తాత్కాలిక పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి, ఆహారం, తాగునీరు, నిత్యావసర వస్తువులు అందించాలని సూచించారు. బాధితులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా, రామగుండం నియోజకవర్గంలోని వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని పేర్కొంటూ, వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి, ఎకరాకు రూ.50 వేల చొప్పున పూర్తి నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు బాధితులను వెంటనే ఆదుకునేలా అత్యవసర సహాయక చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో బాధితుల తరఫున ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అధ్యక్షుడు అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్ హెచ్చరించారు

## నిరాశ్రయులను ఆదుకోవాలి

**ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు రూ.50 వేల తక్షణ సాయం అందించాలి**
**పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం చెల్లించాలి.**
**ఏఐటీయూసీ రామగుండం నగర సమితి డిమాండ్.**

అగ్ని ధార న్యూస్ ,(రామగుండం):



రామగుండం నియోజకవర్గంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఇళ్లు, గోడలు కూలి నిరాశ్రయులైన పేద కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఏఐటీయూసీ రామగుండం నగర సమితి అధ్యక్షుడు అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. భారీ వర్షాల వల్ల నివాసాలు కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు ఉచితంగా 'ఇందిరమ్మ ఇళ్లు' మంజూరు చేసి యుద్ధప్రాతిపదికన నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఇళ్లు కోల్పోయి రోడ్డున పడిన ప్రతి కుటుంబానికి తక్షణ ఉపశమనంగా రూ.50 వేల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. వర్షాల కారణంగా నిరాశ్రయులైన కుటుంబాలకు తాత్కాలిక పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి, ఆహారం, తాగునీరు, నిత్యావసర వస్తువులు అందించాలని సూచించారు. బాధితులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా, రామగుండం నియోజకవర్గంలోని వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని పేర్కొంటూ, వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి, ఎకరాకు రూ.50 వేల చొప్పున పూర్తి నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు బాధితులను వెంటనే ఆదుకునేలా అత్యవసర సహాయక చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో బాధితుల తరఫున ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అధ్యక్షుడు అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్ హెచ్చరించారు.

## పేరపల్లిలో వన మహోత్సవం



అగ్నిధార న్యూస్ కమన్పూర్

శనివారం కమాన్పూర్ మండలం పేరపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బొంగోని సదయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన "వన మహోత్సవం" కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. "ప్రతి ఇంటా ఒక మొక్క -- ప్రతి మనిషికి పచ్చని భవిష్యత్తు" అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, వాటిని సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని మనవి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, ూఎ+ మహిళలు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శేరిపల్లిలో ఘనంగా బిఎస్సి అగ్రికల్చర్ విద్యార్థుల గ్రామీణ అధ్యయన కార్యక్రమం

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలం శేరిపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీకి చెందిన బిఎస్సి అగ్రికల్చర్ నాలుగో సంవత్సరం చదువుతున్న ఐదుగురు విద్యార్థుల అధ్యయన కార్యక్రమం శనివారం ముగిసింది. గత నెల రోజులుగా తమ కోర్సు గ్రామీణ అధ్యయన ప్రాజెక్టు భాగంలో భాగంగా గ్రామంలో పర్యటించిన విద్యార్థులు, గ్రామ సమగ్ర సమాచారాన్ని, స్థితిగతులను సేకరించారు.?ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని, వనరులను వివరిస్తూ చార్ట్‌లు గ్రామ నమూనా చిత్రపటాన్ని ప్రదర్శించారు. గ్రామ ప్రజలు, రైతులకు గ్రామంలోని స్థితిగతులు, వ్యవసాయ అనుకూలతలు, పంటల వివరాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు.?కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా : ?ఈ కార్యక్రమానికి గ్రామ సర్పశీచ్ యేర్ర పావని మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల ప్రాజెక్ట్ గైడెన్స్ పర్యవేక్షణ కోసం యూనివర్సిటీ శాస్త్రవేత్తలు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు డాక్టర్ పల్లవి రెడ్డి, ప్రియదర్శిని హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎర్ర కొండల్ రెడ్డి, మాజీ సర్పంచులు కొల్ల కొండల్ రెడ్డి, నారాయణ, గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, స్థానిక రైతులు, మహిళలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థుల ప్రదర్శనను, వారి కృషిని అభినందించారు.

